క్లుప్తంగా

యువకుల రక్తదానం


రక్తదానం చేస్తున్న యువకులు

నగరి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా తౌహిద్ జమాత్‌వారు స్థానిక ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో 41 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారు సమస్త మానవ ప్రాణులను కాపాడిన వారవుతారన్న ప్రవక్త సందేశాన్ని అనుసరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్‌ఇండియా తౌహిద్ జమాత్ వారు తెలిపారు.

జిల్లా ఉత్తమ పర్యవేక్షకురాలిగా భాగ్యలక్ష్మి


జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న భాగ్యలక్ష్మి

పెనుమూరు(కార్వేటినగరం): గంగాధరనెల్లూరు ఐసీడీఎస్ పర్యవేక్షకులు భాగ్యలక్ష్మి జిల్లా ఉత్తమ పర్యవేక్షకురాలిగా శుక్రవారం జిల్లా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అంకిత భావంతో పని చేయడం వల్లే అవార్డు అందుకున్నానని, తన బాధ్యతలను ఇది మరింత పెంచిందని ఆమె పేర్కొన్నారు.

సేవలకు ఉత్తమ అవార్డులు


అవార్డు అందుకుంటున్న చంద్రశేఖర్

నగరి: నియోజకవర్గ పరిధిలోని పలువురు అధికారులకు అందించిన విశిష్ట సేవలకు గాను ఉత్తమ అవార్డులు అందాయి. చిత్తూరులో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో వారికి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ అవార్డులను అందజేశారు. ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా నగరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఉత్తమ సేంద్రియ వ్యవసాయ మాస్టర్ ట్రైనీగా నగరి కృష్ణారామపురానికి చెందిన చంద్రశేఖర్ అవార్డులు అందుకున్నారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు


అవార్డు అందుకుంటున్న డాక్టర్ జయంత్

నింద్ర: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ సి.సుమిత్రా రెడ్డికి చిత్తూరులో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎస్.షణ్మోహన్ ఉత్తమ అవార్డును అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ జయంత్‌కు ఉత్తమ అవార్డు దక్కింది.

కమిషనర్‌కి ప్రశంసా పత్రం


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి

పుత్తూరు: విధి నిర్వహణలో మెరుగైన సేవలందించినందుకు మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఉత్తమ కమిషనర్‌గా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా ఆయనకు పురస్కారాన్ని అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రశంసా పత్రం అందుకోవడం ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.

రోడ్ల అభివృద్ధికి రూ.1.8 కోట్లు విడుదల

పిచ్చాటూరు: రోడ్ల అభివృద్ధికి తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి నిధుల నుంచి రూ.1.80 కోట్లు విడుదలైనట్టు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో ఐదు పనులు మంజూరు కాగా నాలుగు సత్యవేడు నియోజకవర్గంలోనే ఉన్నాయి. బుచ్చినాయుడుకండ్రిగ మండలం, సంతవేలూరు నుంచి సూళ్లూరుపేట వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు, అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు, సత్యవేడు మండలం, వీఆర్ కండ్రిగ నుంచి టీపీపాళెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు, వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరు నుంచి వరదయ్యపాళెం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు, తొట్టంబేడు మండలం బైరాజుకండ్రిగ నుంచి కొత్తకండ్రిగ వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయి.

భిన్నత్వంలో ఏకత్వమే దేశ ఔన్నత్యం

- వాడవాడలా జెండా వందనం
- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- ఉత్తమసేవలకు ప్రశంసాపత్రం


నగరి కోర్టు ఆవరణలో పతాకాన్ని ఎగురవేస్తున్న జడ్జి


డిగ్రీకళాశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్‌సీసీ విద్యార్థులు

నగరి: భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ ఔన్నత్యమంటూ రాజ్యాంగం చాటిచెబుతోందని వక్తలు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విష్ణువర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతిభ చూపిన మున్సిపల్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ పీజీనీలమేఘం, వైస్ చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, కౌన్సిలర్లు కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతిభ చూపిన వైద్యసిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫైర్ స్టేషన్ ఆవరణలో అగ్నిమాపక అధికారి మస్తాన్ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పతాకాన్ని ఎగురవేశారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంఈవో శ్రీదేవి పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

పుత్తూరు: స్థానిక సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సీ.రాఘవేంద్ర జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. భీమునిచెరువు గ్రామానికి చెందిన ఉత్తమ రైతు సురేష్‌ను సత్కరించారు. గేట్ పుత్తూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారత చిత్ర పటం రూపంలో నిల్చుని, ఆలపించిన దేశ భక్తి గీతాలు అలరించాయి. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మునివేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద సంఘం అధ్యక్షుడు బి.భాస్కర్‌రాజు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు.

నింద్ర: స్థానిక మండల కార్యాలయాల్లో తహసీల్దార్ భగవతి, ఎంపీడీఓ అరుణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివశంకర్, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

విజయపురం (నగరి): స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో చంద్రమౌళి జెండా ఎగరవేశారు. పోలీస్‌స్టేషన్, ఎంఆర్‌సీ భవనం, తహసీల్దార్ కార్యాలయంలో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జెండా ఎగరవేశారు.

అమరవీరుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం

కార్వేటినగరం: అమరవీరుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవమని ఎంపీపీ లత అన్నారు. మండల పరిషత్, తహసీల్దార్, ఎంఆర్‌సీ, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రివర్ణ పతాకం ఎగుర వేసి గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడారు. అలాగే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, జిల్లా విద్యాశిక్ష సంస్థ (డైట్), ప్రభుత్వ డిగ్రీకళాశాల, ఆర్కే ఎస్సార్ ఉన్నత పాఠశాలలోనూ వేడుకలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ, ఎంఈఓలు విజయకుమార్, మనోజ్‌కుమార్, ఈఓపీఆర్డీ లక్ష్మీపతి, ఈఓ పీఎస్ మణి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీ, బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ బెన్నురాజ్ జాతీయ పతాకం ఎగురవేసి మాట్లాడారు. ఎంపీడీఓ కృష్ణయ్య, ఎస్ఐ షేక్షావలి, ఏపీఎం రోజా, లోకనాథపిళ్లై మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ బాబు,, ఎంపీడీఓ రామనాథరెడ్డి, ఐకేపీ ఏపీఎం ఫరీద్ మస్తాన్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, ఎంపీటీసీ గోవిందరాజ్, పంచాయతీ కార్యదర్శి ధరణి, రాజు కుమార్, సర్పంచ్ అయ్యప్ప, గాలిమహేష్ బాబు తదితరులు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, టీచర్లు పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): స్థానిక ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీడీఓ నీలకంటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కళావతి తమ కార్యాలయాల్లో జాతీయ పతాకం ఎగురవేశారు. అలాగే ఎంఈఓ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనిత జాతీయ పతాకం ఎగురవేశారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ హరిబాబు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఏపీఎం శ్రీనివాసులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, స్థానిక జైన్ పరిశ్రమ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు మేనేజర్ షమీర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గంగాధర నెల్లూరు సర్పంచ్ వీసీ సుబ్రమణ్యం, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.



నగరి: పతాకాన్ని ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ముడిపల్లిలో విద్యార్థుల ర్యాలీ



ఎం.కొత్తూరు పాఠశాలలో... ఓజి కుప్పం పాఠశాలలో గణతంత్ర వేడుకలు



పుత్తూరు: ఉత్తమ రైతు సురేష్‌కు సన్మానం, జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్జి రాఘవేంద్ర



పుత్తూరు: ప్రభుత్వ ఆస్పత్రిలో ... విజయపురంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో



పుత్తూరు: భారతదేశ చిత్ర పటం రూపంలో విద్యార్థులు, నింద్రలో గణతంత్ర దినోత్సవం



పాలసముద్రం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..., పాలసముద్రం సచివాలయంలో..






గంగాధరనెల్లూరు: గణతంత్ర వేడుకల్లో జైన్ మేనేజర్, సిబ్బంది, జెండా వందనం చేస్తున్న ఎంపీపీ అనిత, కార్వేటినగరం: పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ, శ్రీరంగరాజపురం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, పెనుమూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్

దాహార్తి తీర్చిన మంత్రి రోజా


ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రోజా


ప్రొవిజన్స్ షాపును ప్రారంభిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: వడమాలపేట మండలం పత్తి పుత్తూరు పంచాయతీ ఇర్లపాలెం గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పరిష్కరించారు. రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అదే గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు కమలమ్మ ఏర్పాటు చేసిన రోజా కమలమ్మ ప్రొవిజన్స్ షాపును ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజల అవసరాలను తీర్చడం తనకెంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. మంత్రి రోజాను గ్రామస్తులు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ ప్రతిమ, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్రమణ్యంరెడ్డి, సురేష్‌రాజు, రవిరెడ్డి, మునిశేఖర్, చైతన్య, కిరణ్‌కుమార్, పత్తిపుత్తూరు గ్రామ సర్పంచ్ తులసి, కమలమ్మ, శ్రీవిద్య అంజెమ్మ, వేణు, కృష్ణయ్య, బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు. పుత్తూరు పట్టణం లక్ష్మీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీశ్రీనివాస జ్యువెలరీ షాపును మంత్రి రోజా ప్రారంభించారు.

వైభవంగా తైపూసం వేడుకలు


నందివాహనంపై విహరిస్తున్న చిదంబరేశ్వరుడు


పసుపు అలంకరణలో కామాక్షీ దేవి

నగరి: పట్టణ పరిధిలోని ఆలయాల్లో తైపూసం వేడుకలను వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధి సత్రవాడలోని శివగామి సమేత చిదంబరేశ్వర స్వామి ఆలయంలోని ఈశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. చిదంబరేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని నేత్రపర్వంగా అలంకరించి నందివాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపుగా విచ్చేసిన చిదంబరేశ్వరునికి కొబ్బరికాయలు కొట్టి ఫలపుష్పాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నగరి పట్టణంలోని కామాక్షీసమేత కరకంతేశ్వర ఆలయంలో కామాక్షిదేవిని పసుపుతో అలంకరించగా భక్తులను అమితంగా ఆకట్టుకుంది. పలువురు ఆలయానికి విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు ప్రసాదాలు పంచిపెట్టారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

శ్రీరంగరాజపురం: మండలంలోని పిల్లారికుప్పం దళితవాడకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త గోవిందయ్య (51) గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఇది తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి శుక్రవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత, సర్పంచ్ లోకేష్, మండల కన్వీనర్ మణి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గురవారెడ్డి, మండల మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు మండలం కామచిన్నయ్యపల్లె పంచాయతీ సర్పంచ్ వాణిశ్రీ భర్త మోహన్ మృతి చెందారు. ఇది తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి శుక్రవారం సర్పంచ్ స్వగ్రామం గొల్లపల్లెకు వెళ్లి మోహన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీకి మోహన్ ఎనలేని సేవలు అందించారని, ఆయన లేనిలోటును పూడ్చలేమని సంతాపం వ్యక్తం చేశారు. అలాగే నాలుగు రోజుల క్రితం వైఎస్సార్ సీపీ వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్ తండ్రి సుబ్రమణ్యం(70) తేనెటీగల దాడిలో మృతి చెందడంతో వడ్డిపల్లెకు వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తిరివిరెడ్డిపల్లెలో మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త హనుమంతు(56)కు మంత్రి నివాళులు అర్పించారు. పార్టీ మండల కన్వీనర్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, నియోజవర్గం మహిళాధ్యక్షురాలు యశోదారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, దాము, పండరినాథ్, నవీన్‌కుమార్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గోవిందయ్యకు నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి


మోహన్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి